# మన అనుభూతియే మన కవిత

కరుణించరా నన్ను కరుణించరా మూడు కన్నుల వాడా నన్ను కరుణించరా

ఈ దేహ భోగాలనించి, దేహ బంధాల నించి నన్ను రక్షించరా



నిత్యం నీ పై మనస్సు నిమగ్నమయ్యేలా దీవించరా

స్వప్నమునైన నీ దివ్య దర్శన భాగ్యం నాకు కలిగించరా

లేనిచో నీ పట్టపురాణి మా అమ్మ  జగన్మాతను పంపించరా

ఈ బిడ్డ రోదన చూసి కారుణ్య తల్లి కరిగెనురా

మూలాధారం నించి సహస్రారం లో నీ దగ్గరికి చేర్చెనురా

స్వప్నమునైన జగదంబ దివ్య దర్శన భాగ్యం నాకు కలిగించరా

అదీ కానిచో నీ పెద్ద కుమారుడు మా బొజ్జ గణపతిని పంపించరా

గరిక తో పూజించి ఉండ్రాళ్ళు  నివేదించిన  సంతసించెనురా

తన తొండముతో నన్ను ఎత్తి కైలాసమున దింపెనురా

స్వప్నమునైన గణేశ దివ్య దర్శన భాగ్యం నాకు కలిగించరా

అదీ వీలు  కానిచో నీ ద్వితీయ  పుత్రుడు సుబ్రమణ్యుడిని పంపించరా

తన శూలం  పట్టి మయూర వాహనం అధిష్టించి  వచ్చెనురా

నిన్నే మించిపోయిన పరమ జ్ఞాని నాకు  శివ జ్ఞానం భోదించేరా

స్వప్నమునైన షణ్ముఖ దివ్య దర్శన భాగ్యం నాకు కలిగించరా

కరుణించరా నన్ను కరుణించరా మూడు కన్నుల వాడా నన్ను కరుణించరా

-Sripaada Subramanyam

ఓం శ్రీ గణేశా 🌺🙏

నీవు ఇన్నినాళ్ళు అమ్మపార్వతి  కొడుకువే అనుకున్నాను.

నాన్న శివయ్య ముద్దు బిడ్డడని విన్నాను.

గణాధ్యక్షుడవని గణపతివని పిలిచాను.

విఘ్న నాశకునిగా కొలిచాను.

తండ్రీ పరమాత్మా !

నీరూపులోని సత్యాన్ని ఎరుక పరచావు.

నీ పెద్ద చెవులు చరాచర సృష్టిలోని జీవులు

ఏ మూలవున్నా వారి మనసును వింటున్నాయి

నీ నుదిటిపైని ఆ మూడుగీతలు

త్రిపురాలలో త్రికరణాలలో వ్యాపించి నీవే ఉన్నావని తెలుపుతున్నాయి.

నీ ఆ చిన్ని కళ్ళు సూక్ష్మాతి సూక్ష్మాన్ని  కూడా నీవు సాక్షిగా గమనిస్తున్నావని తెలుపుతున్నాయి.

నీ పెద్ద తొండముతో ఎక్కడ ఉన్నా  మా నివేదనలు అందుకుంటున్నావు.

తెల్లని పెద్దని నీ దంతములు జ్ఞానమును అందించు పరమ పవిత్ర భాండాగారాలుగా దర్శనమిస్తున్నాయి.

నీవు ధరించిన యజ్ఞోపవీతముతో సర్వావస్థల యందు ధర్మాచరణము ముఖ్యమని ఆచరించి ప్రభోధిస్తున్నావు.

మంగళకరమౌ నీ అభయహస్తము. మాలో మాతో నేను ఉన్నానని కాచుకుంటానని తెలియచేస్తున్నది.

నీచేతి ఉండ్రాళ్ళు

ఉపాధి ఏదైనా లోపల ఉన్న  నిర్మల భక్తిని స్వీకరిస్తావని తెలియపరుస్తున్నది.

పెద్దని నీ బొజ్జ ఈ జగత్తునంతా దాచుకుని నీవు దానికి అతీతుడవని ఎరుకను కలుగచేస్తున్నది.

స్థిరమైన నీ ఆశనముతో

నీ శాశ్వతత్వమును ఎరుక పరుస్తున్నావు.

ఓ పరబ్రహ్మమా !!

అజ్ఞానినైన నాకు

నీ రూపులోనే నీ తత్వమును  అందించి ఉన్న ఆ ఒక్క "పరబ్రహ్మము" నీవేనని ఎరుకనిచ్చావు.

సిరి గణేశా!!

కరుణ  రూపా పరమాత్మా !!

నాకు ఆత్మ నివేదనా భాగ్యాన్ని ప్రసాదించు. ఇవే నీ పాద పద్మములకు నా వేవేల జోతలు.🙏

-Siri



షణ్ముఖులు!



ఆ షణ్ముఖుడు

శివ పార్వతుల ముద్దు బిడ్డడు

(మన) ఈ షణ్ముఖుడు

రామ మూర్తి రమణమ్మల తనయుడు !

ఆ షణ్ముఖుడు ఆరు మోములు గలవాడు

ఆరు దిక్కులను  వ్యాపించి ఉన్నాడు ,

మన షణ్ముఖుడు కి ఉన్నది ఒక మోము

సరస్వతి కటాక్షం అన్ని దిక్కులా ప్రసరించు  నేడు!

ఆ షణ్ముఖుడు కుండలిని గా చుట్ట చుట్టి మన లో ఉన్నాడు

ఈ షణ్ముఖుడు ఆ కుండలిని నిద్ర లేపుతున్నాడు !

ఆ షణ్ముఖుడు దీప కాంతి అయి ఉన్నాడు

ఈ షణ్ముఖుడు మనయందు

జ్ఞాన దీపం  వెలిగించుతున్నాడు!

ఆ షణ్ముఖుడు దేవత శక్తులు నడుపుతున్నాడు

ఈ షణ్ముఖుడు మనలో ఉన్న  శక్తులను మేలుకొలుపుతున్నాడు !

ఇద్దరు  అజ్ఞానాంధకారం తొలగించే దివ్య జ్యోతులు ,

ఒకరు తైలం తో వెలిగితే

వేరొకరు సహజంగా వెలుగుతున్నారు!

ఒకడు  అచలమూర్తి

మౌనం గా బోధిస్తాడు ,

మరొకడు చల మూర్తి

ఆ మౌనానికి వ్యాఖ్యానం ఇస్తాడు !

అదృష్టం అంటే మనదే కదా మరి

గురుగుహుడు గురువు మనకి దొరికెను

సరాసరి !

-Sai Varanasi

నేను ఎవరు?



విశ్వం నడిపే విశ్వనాథ

నేను ఎవరో తెలుసుకోవాలి అని కోరిక కలిగెను

దయ తో తెలియ జేయుము , జగన్నాథ !

ఈ శరీరమే నేను అని తలంచితి

వయసు ముంచుకు వచ్చె ,

గణనాధా !

అదృష్టమో

పూర్వ జన్మ సుకృతమో

ఈ జన్మ లో ,

ఇది నేను కాదు "ఏమో "అని ఆలోచన వచ్చింది ,

లోకనాథ!

మనసు తో తెలుసుకోవాలి అని అనుకుంటి

మనసు కి అందవు అని తెలుసుకొంటి!

బుద్ధి తో గ్రహించాలి అని అనుకుంటి

బుద్ధి నీపై ఉంచేది నేను కాదు అని తెలుసుకొంటి!

ఇంద్రియాల తో కట్టాలి అని అనుకుంటి

అతీంద్రియుడివి అని గ్రహిస్తి !

పంచ  కోశాలు  నీవే అని నమ్మితి

వాటికి ఆధారం  నీవు  అని అర్థం  చేసుకుంటి !

త్రికరణాలకు నీవే కారణం అని కనుగొంటి

కానీ , వాటి పై ఉన్నా

"తుర్యం"  నీ  స్థితి  అని గ్రహించితి !

పంచ భూతాలూ  నీవే అని అర్థం చేసుకుంటి

అవి నాలో చూసుకుని  మురిసిపోతి!

నన్ను  నన్ను  గా నిలబెట్టి

నీ  కై తపింప చేసి

నన్ను నేను తెలుసుకునే  లాగ  చేసే

నిరాకార  నిర్గుణ  పరమాత్మవి  నీవు అని తెలుసుకుంటీ!

మోక్షం  ఇదే  అని గ్రహిస్తి

ఆ మార్గం పై నడిపింప  మని  కోరుచుంటి ,

కరుణాకర

లోకేశ్వర

త్రిగుణాతీత

పరబ్రహ్మ !

**-Sai Varanasi**